**అడల్ట్స్ ఓన్లీ!**

బద్ధకంగా లేచి ఒళ్ళు విరుచుకుంది అనిత.

ఆ విరుపునకు పైట కిందికి జారింది. ఎదురుగా అద్దంలో స్థాన భ్రంశం చెందిన పైట చాటున దాగిన ఆమె ప్రౌఢఅందాలు, ఆమె లోని విరహాన్ని సూచిస్తున్నాయి. శరీరమంతా బరువుగా వుంది. టీపాయ్ మీద స్త్రీ, పురుషుల మధ్య, 'వేడి'ని రాజేసే బొమ్మలు. భర్త బ్రహ్మచారిగా వుండే రోజుల్లో వీటితోనే తన కోరికలను సరిపుచ్చుకునే వాడట(పెళ్ళయిన తర్వాత శోభనం రోజు సిన్సియర్‌గా చెప్పాడు)

నవ్వుకుంది అనిత. ఇప్పుడెక్కడున్నాడో..ముంబాయిలోనో, ఢిల్లీలోనో, కాన్పూర్..చెన్నయ్..నిట్టూర్చింది అనిత. ఎక్కడుంటే ఏమిటి లాభం? నెలలో ఇరవై రోజులు వుద్యోగ నిర్వహణలో భార్య కోరికలను పట్టించుకోకుండా తిరిగే భర్తతో శారీరక సుఖం దక్కనప్పుడు..అందుకే కదు తను దారి తప్పింది.

అందుకే కదూ...తనంటే ఎదురింటి మేడ మీద అబ్బాయిలు పిచ్చెక్కిపోయేది? తను నైటీలో వుంటే, ఎన్నిసార్లు వాళ్ళు కాంక్షగా తన గుండెలకేసి చూడ్లేదు. అది గమనించి తను కావాలని ఓరోజు రాత్రి వాళ్ళని డిన్నర్‌కు ఆహ్వానించి, ట్రాన్స్‌పరెంట్ నైటీ వేసుకున్నప్పుడు, కనిపించీ, కనిపించనటువంటి తన అందాలను 'లోదుస్తులు' లేకుండా చూసి, ఆపైన...అప్పుడే కదూ తన శరీరంలో వెచ్చటి ఆవిర్లు...

తప్పు చేయడానికి..తప్పటడుగు వేయడానికి ఒక్క క్షణ కాలం ఆవేశం చాలదూ.

★★★

# విలువలు

ముప్పయి మూడేళ్ళ అనిత అందంగా వుంటుంది. అంతకన్నా అందంగా నవ్వుతుంది. అయిదున్నర అడుగులు దాటిన ఆమె ప్రతీ అణువూ తీర్చిదిద్దినట్టు వుంటుంది. ప్రౌఢందాలు ఆమెను మరింత అందంగా తీర్చిదిద్దాయి. ఒక్కసారి చూస్తే ఎవరూ చూపు తిప్పుకోలేరు. అలాంటి అందం అనిత సొంతం!

అనిత పెళ్ళయి పదిహేనేళ్ళు దాటింది. భర్త జగదీష్‌ది ఎగ్జిక్యూటివ్ జాబ్. ఎప్పుడూ టూర్‌లంటూ బిజీగా ఉంటాడు. పేదరికంలో పుట్టిన జగదీష్ అంచెలంచెలుగా ఎదిగాడు. పేదరికం అంటే ఏమిటో తెలిసినవాడు కావడం వల్ల, ఉద్యోగాన్ని కేర్‌లెస్‌గా తీసుకోడు.

★★★


పెళ్ళయిన కొత్తలో ఓ రోజు అనిత టూర్‌కి వెళ్తోన్న జగదీష్‌ని ఆపి, నిలదీసింది. ''ఈ వుద్యోగం మాని మరో వుద్యోగం చూసుకోండి. మీరెప్పుడూ ఊళ్ళు తిరుగుతూ వుంటారు. నేను ఒక్కర్తినే వుండాల్సి వస్తుంది'' అని.

దానికి జగదీష్ నవ్వి '' నిజమే అనితా..! నీ బాధ నేను అర్థం చేసుకోగల్ను...కానీ ఒకప్పుడు డిగ్రీ వున్నా, వుద్యోగం లేని నేను రోడ్ల మీద తిరుగుతూ ఉంటే, కేవలం నా టాలెంట్‌ని నమ్మి ఉద్యోగమిచ్చిన కంపెనీని నేను వదులుకోలేను. నువ్వు జీవితాన్ని పంచుకునే భార్యవి. ఈ కంపెనీ నా జీవితానికే వూపిరిపోసిన దైవం....మనం భవిష్యత్తులో హాయిగా ఉండాలనే నా తపన..'' అంటూ అనిత పెదవుల మీద తన పెదవులతో ఓ ముద్ర వేసి వెళ్ళిపోయాడు.

ఆ తర్వాత అతను ఊళ్ళు తిరగడం, అనిత ఒంటరిగా వుండడం మొదలయింది కానీ, ఒంటరితనాన్ని, కోరికలు రేపే వయసుని బుజ్జగించి, హెచ్చరించడం మాని, మరింత రెచ్చగొట్టింది అనిత. ఫలితంగా ఎదురింటి కుర్రాళ్ళు....ఆమె నైతిక పతనం!

★★★

అనిత సెకండ్ ఫ్లోర్‌లో వుంటుంది.



రోజా ఏ తొమ్మిదింటికో నిద్రలేస్తుంది. బ్రష్ నోట్లో పెట్టుకొని బాల్కనీలోకి వస్తుంది. కాసేపు అలా బ్రష్ చేసుకొని, అరగంటలో ఫ్రెష్షప్ అయి, క్లబ్బుకో, షాపింగ్‌కో వెళ్తుంది. ఒక్కోసారి ఏ సాయంత్రమో తిరిగొస్తుంది.

రాత్రి పన్నెండు వరకూ టి.వి. చూస్తూ గడుపుతుంది. పన్నెండు గంటలకు నైటీ వేసుకొని నిద్రపోతుంది. ఇది ఆమె దినచర్య.

ఈ దినచర్య ఆ అపార్ట్‌మెంట్ ఎదురుగా వున్న కుర్రాళ్ళకు బాగా తెలుసు. సామంత్, ప్రదీప్‌లకు యిదే పని.

సెకండ్‌ఫ్లోర్‌కు ఎదురుగా ఉన్న మేడ మీద ఉండే బాచిలర్స్. అనితని రోజూ చూస్తూనే వుంటారు. ఆమె భర్త బిజినెస్ టూర్ మీద నెలలో ఇరవై రోజులు యింట్లో వుండడని తెలుసు...

★★★

ఓ రోజు నైటీలో బయటకు వచ్చి బ్రష్ చేసుకుంటూ యధాలాపంగా ఎదురుగా వున్న మేడపైకి చూసింది. ఇద్దరు కుర్రాళ్ళు తనవైపే గమనిస్తూ వుండడంతో ఆమె నొసలు ముడిపడింది.

అదే రోజు రాత్రి తను నైటీలోకి మారుతూ క్యాజువల్‌గా చూసింది. తమ బెడ్‌రూమ్‌కి గ్లాస్ విండోస్ ఉన్నాయి. కర్టెన్ మామూలుగా గ్లాస్ విండోస్‌కి అడ్డంగా వేయదు. అప్పుడు గమనించింది తను బెడ్‌ల్యాంప్‌లో నైటీలోకి మారుతూంటే, ఎదురింటి మేడ మీద కుర్రాళ్ళు బైనాక్యులర్స్‌తో చూస్తున్నారు.



మొదటిసారిగా కోపం వచ్చింది. వెళ్ళి చెడామడా దులిపేద్దామనుకుంది. కానీ అంతలోనే ఆ వుద్దేశాన్ని మానుకుంది. నెక్స్ట్ డే..ఆ పై రోజు..వరుసగా గమనిస్తూ వుంది. వాళ్ళ పాట్లు చూసి నవ్వుకుంది. తన అందం మీద కాసింత గర్వం పెంచుకుంది.

ఓ రోజు కావాలనే బెడ్ ల్యాంప్ కాకుండా ఫ్లోర్‌సెంట్ లైట్‌లోనే డ్రెస్ విప్పేసింది. నైటీలోకి మారింది.

రెప్పపాటు కాలంలో వాళ్ళ కళ్ళలోని మెరుపును వూహించుకుంది. అప్పటికే భర్త బిజినెస్ టూర్‌కు వెళ్ళి పదిరోజులు దాటింది. కోరికలతో రెచ్చిపోతూంది. ఓ నిర్ణయానికి వచ్చిన అనిత మరుసటి రోజు...

★★★

బాల్కనీలో బ్రష్ చేసుకుంటూ తనవైపు దొంగచూపులు చూస్తోన్న వాళ్ళ వైపు చిర్నవ్వుతో చూసి పలకరించింది. అంతే, పది నిముషాల్లో వాళ్ళు అనిత ఫ్లాట్ తలుపు తట్టారు.

వాళ్ళని ఇన్వయిట్ చేసింది. లైట్‌గా పెర్ఫ్యూమ్ స్ప్రే చేసుకుంది. సోఫాలో కూచుని ఒళ్ళు విరుచుకుంటోన్న అనితని చూసి పిచ్చెక్కిపోయారు.

ఆమె అంతరంగం వాళ్ళకర్థమయింది. ఒక మెట్టు ఆమె దిగితే, రెండు మెట్లు వాళ్ళు దించారు.

''డిన్నర్‌కు వచ్చేయండి'' చెప్పింది.

మొదటిసారి తడబాటు, ఆ తరువాత పొరపాటు చేయడానికి ఎంతసేపు పడుతుంది? అది అలవాటుగా మారితే ప్రమాదమే అని గమనించనంత వరకూ వెళ్తుంది వ్యవహారం.

ఇక్కడా అదే జరిగింది.

★★★

ఆ రాత్రి డిన్నర్‌కు వచ్చారు సామంత్, ప్రదీప్‌లు.

వాళ్ళ దృష్టి డిన్నర్ మీద లేదు. ఆ తర్వాత ఏం జరుగుతుంది? ఎలా వుంటుంది పరిస్థితి అన్న ఆలోచనే వాళ్ళిద్దరిలో...

★★★

''డిన్నరెలా వుంది?'' అడిగింది.

డిన్నర్ పూర్తయ్యాక, తన బెడ్రూంలోకి వాళ్ళని ఆహ్వానించి, తను మంచం మీద చేతులు వెనక్కి పెట్టి కూచుని, వాళ్ళని సోఫాలో కూచోమంది.

''అది....'' నసిగాడు సామంత్.

''మీ అంత బావుంది'' ప్రదీప్ వెంటనే అన్నాడు.

''నేను అంత బావున్నానా'' అడిగింది.

ట్రాన్స్‌పరెన్సీ నైటీలో నుండి ఆమె అందాలు కనువిందుగా ఉన్నాయి సామంత్ ప్రదీప్‌లకు.

వాళ్ళ వంట్లో రక్తం వేగంగా ప్రవహిస్తున్న ఫీలింగ్. ఒళ్ళంతా వెచ్చటి ఆవిర్లు.

''మీ..రు..'' సామంత్‌లో వణుకు.

''కమాన్..మీ బాధ నాకర్థమైంది...అన్నట్టు డబుల్ ఎక్స్ క్యాసెట్ చూస్తారా?'' అడిగింది రిమోట్‌తో టి.వి.ఆన్ చేస్తూ.

''మీరున్నాక..మాకా బొమ్మలెందుకు?'' సాహసం చేసాడు ప్రదీప్.

★★★

ఆ తర్వాత ఒకరికి తెలియకుండా ఒకరు ఆమె దగ్గరకు రావడం...వెళ్ళడం..వారి కోరికల ఉధృతికి అడ్డులేకపోవడం...

రాత్రి తను నైటీలోకి మారుతూ క్యాజువల్‌గా చూసింది. తమ బెడ్‌రూమ్‌కి గ్లాస్ విండోస్ ఉన్నాయి. కర్టెన్ మామూలుగా గ్లాస్ విండోస్‌కి అడ్డంగా వేయదు. అప్పుడు గమనించింది తను బెడ్‌ల్యాంప్‌లో నైటీలోకి మారుతూంటే, ఎదురింటి మేడమీద కుర్రాళ్ళు బైనాక్యులర్స్‌తో చూస్తున్నారు.

సరిగ్గా ఇది జరిగిన వారం తర్వాత...

★★★

ఆ ఫ్లాట్ ముందు కాలుగాలిన పిల్లుల్లా తిరుగుతున్నారు సామంత్, ప్రదీప్‌లు.

ఆరోజే అనిత భర్త జగదీష్ వచ్చేడు.

క్రితం రోజే అనిత చెప్పింది భర్త వస్తున్నాడని...

అలవాటైన ప్రాణం..అందులోనూ యవ్వనంలో వున్నారు.

అనితకి లోలోపల కాస్త భయంగానే వుంది. జగదీష్ వస్తూనే అనితని తన చేతులతో చుట్టేశాడు.

''అనితా డాళింగ్..ఈసారి వన్‌మంత్..థర్టీడేస్..నీతోనే వుంటాను. అంతేకాదు, నీకో సర్‌ప్రయిజ్. పెళ్ళయినా పుష్కరం వరకూ నువ్వు అనుభవించిన ఒంటరితనానికి సరికొత్త శిక్ష..సస్పెన్స్..తర్వాత చెబుతాను. ముందు లైట్‌గా టిఫిన్ చేసి...'' అంటూ ఆమెని ముద్దులతో ముంచెత్తాడు.


అతని కోరికల ఉధృతిని చూసి ఆశ్చర్యపోయింది అనిత.

''మీతో యిదే చిక్కు, రాగానే ఆగలేరు. ఒక్క క్షణం అయినా ఖాళీగా వుండరు, చేతులూ వూర్కోవు. వెళ్తే అడ్రస్ వుండదు..'' అంది నొచ్చుకుంటున్నట్టు.

''సారీ..డియర్''

''ఏం సారీ..అయినా వయసులో వున్నారు. మగాళ్ళు, మీకేం మగమహారాజులు కదా..ఎక్కడో అక్కడ అందాలు వెతుక్కుంటారు. చిలక్కొట్టుడు కొడతారు'' అంది కాస్త నిష్ఠూరంగా.

ముచ్చర్ల రజనీ శకుంతల



# అందమైన ఆయుధం

చరిత్రలో ఎందరో రాజులు ఉపయోగించిన ఆయుధం పిడిబాకు. రాజులు బాటసారుల వేషధారులై ప్రజల క్షేమసమాచారాలను విచారించడానికి రాత్రులందు సంచరించేవారు. అటువంటి సందర్భాలలో తమ మొలలో గుప్తంగా పిడిబాకులను ఆత్మరక్షణార్థం వుంచేవారు.

పిడిబాకులను పదును పెట్టడానికి మేక, గుర్రం వంటి జంతువుల పాలతో కలిపిన తమలపాకు రసం మిశ్రమాన్ని ఉపయోగించేవారు. రాను రాను రాజుల అభిరుచులలో కొన్ని మార్పులు వచ్చాయి. ఆయుధాన్ని పట్టుకునే పిడిని, భద్రపరిచే ఒరను బంగారంతో తయారుచేసి వాటిలో వజ్రవైఢూర్యాలు పొదిగించి అందంగా తీర్చిదిద్దడం మొదలుపెట్టారు. ఇలాంటి పిడిబాకుల అలంకరణలలో పచ్చలకు పెద్దపీట వేయడం వలన వాటికి పచ్చల పిడిబాకు అనే పేరు రావడానికి ఒక కారణమని తెలుస్తున్నది.

పచ్చల పిడిబాకుపై నెమలి, ఏనుగు, అందమైన పువ్వులు, రకరకాల డిజైన్‌లు చెక్కించేవారు. ఎవరి అభిరుచిమేర వారు వజ్రవైఢూర్యాలు పొదిగించేవారు. ఇలా ఆయుధాలను అందంగా తీర్చిదిద్దే సాంప్రదాయం అరబ్, పర్షియా దేశాల నుండి గైకొనబడినదని తెలుస్తున్నది. పచ్చల పిడిబాకును ఇంత అద్భుతంగా అలంకరించడం రాజసంగా భావించబడినది.

1747లో అప్పటి ఇరాన్ చక్రవర్తి పచ్చలు పొదిగిన పిడిగల ఒక అమూల్యమైన బాకును టర్కీ సుల్తాన్‌కు కానుకగా పంపారు.

ఇటువంటి ఖడ్గాలను ఉపయోగించడానికి ఇరవై రెండురకాల పద్ధతులున్నాయి. వీటినే హుండీల సూత్రాలు అంటారు. నేడు పచ్చల పిడిబాకులు మ్యూజియంలకే పరిమితమై ప్రత్యేక ఆకర్షణగా మారాయి. రాత్రులందు పహరా కాచే నేపాలీ గూర్ఖాలు తమ పిడిబాకుకు తోలుతో చేయబడిన ఒరను ఉపయోగిస్తున్నారు. దసరా పండుగ సందర్భంగా ఆయుధ పూజలో పిడిబాకులకు స్థానం కల్పించడం గమనార్హం.

**–షేక్ అబ్దుల్ హకీం జాని**

అతను సీరియస్‌గా మొహం పెట్టాడు. అందులో సిన్సియారిటీ కన్పిస్తోంది.

''అనితా డాళింగ్...నువ్వు లేకపోతే, నేను ఒంటరిగా ఎంత బాధనైనా అనుభవిస్తాను గానీ మరో మార్గంలో నా కోరికల ఉధృతికి దారి చూసుకోను. ఎందుకో తెలుసా? నువ్వంటే నాకు ప్రాణం. ఇరవై రోజులు విరహాన్ని పదిరోజుల్లో భర్తీ చేసుకొని, నీ జ్ఞాపకాలను వెంట పెట్టుకొని వెళ్తాను. మళ్ళీ నీ దగ్గరకు వచ్చే వరకూ నీ జ్ఞాపకాలే నాకు సర్వసౌఖ్యాలు. దూరంగా వుంటూ, మానసికంగానూ దగ్గరవుతూ..నీ దగ్గరకు వచ్చి, శారీరకంగా నీతో ఏకమై ఈ స్వర్గాజ్ఞాపకాలు నా గుండెల్లో పదిల పర్చుకుంటా'' అతను ఉద్వేగంతో చెప్పుకుంటూ పోతున్నాడు.

''అనితా..ఇన్నాళ్ళూ నీకు దూరంగా వుండి, నిన్ను బాధ పెట్టాను. నిజమే..అయితే అదంతా మన భవిష్యత్తు కోసం..నాకు పేదరికం అంటే ఏమిటో తెలుసు...ఆ పేదరికానికి భయపడే నేను నా వుద్యోగాన్ని వదులు కోలేదు. ఇన్ని సంవత్సరాలు రెస్ట్‌లెస్‌గా టూర్స్ వెళ్ళింది ఎందుకో తెలుసా..సంపాదన..బాగా సంపాదించాలి..నా వుద్యోగానికి రిజైన్ చేసాను. మనం సంపాదించిన డబ్బుతో నేనే ఓ ఫ్యాక్టరీ పెట్టబోతున్నాను. ఇక నుంచీ ప్రతీరోజూ మనం ఒకరినొకరు చూస్తూ బతకొచ్చు.'' ఆమె గుండెల మీద తలపెట్టి నిశ్చింతగా చెప్పుకుపోతున్నాడు.

అప్పుడు...అప్పుడు...తన్నుకొచ్చింది ఆమెకి దుఃఖం!

గుండెనెవరో పెకలించినట్టు..చిన్న..కదలిక! ఎక్కడో చదివిన పదం గుర్తుకొచ్చింది. గ్రాస్ విడో.. భర్త వూళ్ళో లేని స్త్రీ.

భర్త ఊళ్ళో లేనపుడు ఒంటరిగా వున్న స్త్రీ.. భర్త వచ్చేవరకూ తాత్కాలిక వైధవ్యం అనుభవిస్తూ వుంటుంది. భర్త సన్నిధిలో పునీతమై పోతుంది.

భర్తయినా, భార్యయినా..ఇద్దరూ ఒకరి కోసం ఒకరు..కానీ, తను...

తొందరపడింది..తప్పటడుగు వేసింది, తప్పుదారిలో నడిచే కుర్రాళ్లతో చేరి మరో తప్పటడుగు వేయించి, తప్పు వైపు నడిపించింది...ఒక్క క్షణకాల సుఖం కోసం తనెలా అధఃపాతాళానికి వెళ్ళి నైతికంగా దిగజారి..ఆపై ఆలోచించడానికే ధైర్యం చాల్లేదు అనితకు.

నైతిక విలువలు ఎవరికైనా ఒకటే...

దూరంలో వుండే దగ్గరితనాన్ని మానసికానందంతో స్పృశించగలగాలి..తన తప్పును ప్రక్షాళనం చేసుకోవాలి..పశ్చాత్తాపం ద్వారా మాత్రమే కాదు, మరోసారి తప్పు చేయకుండా వుండడం ద్వారా..!

తను గ్రాస్ విడో..

భర్త వచ్చేవరకూ ఎస్ప్రెషల్లీ అతని కోసమే ఎదురు చూడాలి...

రేపే..రేపే..ఇక్కడి నుంచి, ఈవూరి నుంచి వెళ్ళిపోవాలి. కొత్తచోట..కొత్త జీవితం మొదలుపెట్టాలి.

ఆమె కన్నీటితో దేవుణ్ని వేడుకొంది..''దేవుడా...నా క్షణికావేశాన్ని క్షమించి, నాలాంటి స్త్రీలకు వివేకాన్ని ప్రసాదించు'' అని.

నిశ్శబ్దంలో, నాల్గుగోడల మధ్య జరిగిపోయిన ఓ తప్పు, ఆమె పశ్చాత్తాపంతో కరిగిపోయింది. అతని అవ్యాజమైన అనురాగంతో ప్రక్షాళనై, ఆమె పునీతమైంది.

★

## A జోక్స్

### చీకట్లో అందం

రాత్రి బాగా సింగారించుకొని బెడ్‌రూమ్‌లోకి వచ్చాక భర్తని అడిగింది.

''మీకు నేను ఎప్పుడు చాలా అందంగా కన్పిస్తానండీ! ప్లీజ్ చెప్పరూ''

పక్క మీదకు భార్యను లాగుతూ చెప్పాడు భర్త– ''రాత్రి లైట్లార్పేశాక!''

★★★

### లుంగీ

''దొంగ..దొంగ..దొంగ..'' అరిచాడు భర్త.

''బెడ్‌రూంలో వుండే అలా అరుస్తారెందుకు? లుంగీ కట్టుకుని బయటకు వెళ్ళి చూడండి. ఏమెత్తుకుపోయాడో, ఏమిటో'' అంది భార్య.

''నా లుంగీనే ఎత్తుకుపోయాడే వాడు'' లబలబమన్నాడు భర్త.

**–చింతలపూడి జయప్రకాష్‌నారాయణ్** (కనిగిరి)

★★★

### హాయి హాయిగా...

''నిన్న మీ లవర్ లతను స్కూటర్ మీద తీసుకెళ్లి ఏక్సిడెంట్ చేశావటగా?'' అడిగాడు ప్రసాద్.

''సినిమాలోలా సడన్ బ్రేక్ వేస్తే హాయి హాయిగా ఒళ్లోలా వుంటుందని బ్రేక్ వేశాను''

''పడిందా?''

''పడింది ఆవిడ కాదు, నేనే స్కూటర్ కింద'' చెప్పాడు విచారంగా ఆనంద్.

**–తమ్మిశెట్టి భుజంగరావు**(వీరవాసరం)